


## ప్రతి ఒక్కరు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**- ఎంపీడీవో చందన**


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

అక్టోబర్ : 21 శనివారం సంపుటి : 27 సంచిక : 232


# బాలినేని చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

## - సిఎంఓ కార్యాలయానికి ఎస్పీ మలిక గార్గ్



అగ్ని న్యూస్, ఒంగోలు : ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గార్గ్ ను నకిలీ స్టాంపుల ఫైల్స్ తీసుకుని సిఎం కార్యాలయానికి రావాలని సిఎంఓ నుంచి కబురు వచ్చింది. దీనితో ఎస్పీ మలిక గార్గ్, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తో కలిసి అమరావతి కి వెళ్ళారు. ప్రకాశం జిల్లా లో నకిలీ స్టాంపులతో వందలాది ఎకరాల భూమిని ఆక్రమించుకున్నట్లు వచ్చిన కథనాలపై సిఎం సీరియస్ అయినట్లు తెలుస్తోంది.దీనితో ఈ వ్యవహారం పై సిట్ ఏర్పాటు చేశారు.సిట్ వేయడం, పోలీసులు తన అనుచరులను అరెస్టు చేయడం తో,బాలినేని తన సెక్యూరిటీ నివెనక్కు పంపిన విషయం తెలిసిందే. కాగా సిఎంఓ కు జిల్లా ఎస్పీ, కలెక్టర్ రావడం, మరోవైపు బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా సిఎం కార్యాలయానికి మరోసారి రావడం తో వాతావరణం వేడెక్కింది. మొత్తం మీద ప్రకాశం జిల్లా లో భూకబ్జాల పై ప్రభుత్వం సీరియస్ గాఉందనేది స్పష్టం అవుతోంది.

# అసలు కన్నా కొసరు బాదుడు ఎక్కువైంది

## - విద్యుత్ బిల్లులు పై టీడీపీ కౌన్సిలర్ నాలి



అగ్ని న్యూస్,మార్కాపురం: విద్యుత్ వినియోగదారుల ను విద్యుత్ శాఖ నిలువుగా దోచుకుంటుందని, అసలు బిల్లుల కన్నా అదనపు బాదుడు ఎక్కువైంది అని మార్కాపురం పట్టణ టీడీపీ కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచేలా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని ఆయన విమర్శించారు.సిఎం జగన్ బటన్నొక్కిప్రజల అకౌంట్స్ లో వేసిన డబ్బులన్నీ కరెంట్ బిల్లులు, ఇతర బిల్లుల పేరుతో తిరిగి దోచుకుంటుందని విమర్శించారు. విద్యుత్ వాడకం కు వచ్చే బిల్లులు సగం వస్తే..అదనపు బాధుడు ఎక్కువైంది అని ఆయన మండిపడ్డారు. అధికార పార్టీ నాయకులు ఇప్పటికైనా ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించాలని సూచించారు.

# ఎట్టకేలకు ట్యాంకర్ ఏర్పాటు



20 శుక్రవారం,అక్టోబర్ 2023

తాగు నీటి కోసం అగచాట్లు

అగ్ని న్యూస్, మార్కాపురం రూరల్: మం[illegible]లోని బిరుదులనరవ గ్రామంలోని ఎస్ సి కాలనీలో తాగు నీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నీటి కోసం నానా అగచాట్లు పడుతున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు వారం రోజుల నుండి నీళ్లు తొలడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. దయచేసి ప్రజా ప్రతినిధులు న్యాయం చేయవలసినదిగా వారు కోరుచున్నారు. కాగా నీటి సమస్య పై ఎంపీడీవో తోట చందన ను అగ్ని ప్రతినిధి వివరణ కోరగా రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

## - అగ్ని న్యూస్ కి స్పందన




అగ్ని న్యూస్, మార్కాపురం

మండలంలోని బిరుదులనరవ ఎస్సీ కాలనీలో నీటి సమస్య ఉంది. ప్రజలు నీటి కోసం నానా అగచాట్లు పడుతున్నారు అని అగ్ని న్యూస్ కథనం ప్రచురించింది.దీనిపై ఎంపీడీవో తోట చందన స్పందించారు. ఈఓపిఆర్డీ తో మాట్లాడి వెంటనే ట్యాంకర్ ఏర్పాటు చేసి, నీటి సరఫరా చేయాలని సూచించారు. శుక్రవారం అధికారులు ట్యాంకర్ ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయడం తో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అగ్ని పత్రిక ప్రతినిధులను అభినందించారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం మండలం కొండేపల్లి గ్రామం లో జగన్ అన్న సురక్షా శిబిరం శుక్రవారం నిర్వహించారు. సభకు ఎంపీడీఓ తోట చందన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు వీలుగా సురక్ష కార్యక్రమం చేపట్టారు అని అన్నారు. ప్రజలు సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. రోగులను పర్యవేక్షించేందుకు స్పెష లిస్ట్ డాక్టర్ లు ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా కళ్లద్దాలు మందులు పంపిణీ చేశారు.సమావేశంలో పీహెచ్సీ వైద్యులు హిమబిందు, సిహెచ్ జయ భారతి, రాహుల్ రెడ్డి, కిషోర్ కుమార్, వైద్య సిబ్బంది, సర్పంచ్ కుందూరు బాలమ్మ, ఎంపీటీసీ కుందూరు మల్లారెడ్డి, వైసిపి నాయకులు వెంకటరెడ్డి, వీఆర్వో మల్లీశ్వరి, వీఆర్ఏ సుబ్బమ్మ, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, సచివాలయ సిబ్బంది కన్వీనర్లు, పాల్గొన్నారు.




పంతులు మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

## సరస్వతి అలంకరణ లో దర్శనమిచ్చిన లక్ష్మి అమ్మవారు





అగ్ని న్యూస్, మార్కాపురం:మార్కాపురం పట్టణం లోని నాయి బ్రాహ్మణ మాన్యం లో వెలసినటువంటి శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంనందు దసరా శరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం శ్రీ లక్ష్మీ అమ్మవారు శ్రీ విద్యలక్ష్మి అలంకారం తో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం 6:30 నిముషాలకు శుక్రవారం శ్రీ స్వామి వారికి తిరుమంజనం సేవ సందర్భంగా పంచామృతాల తో అభిషేకం నిర్వహించారు. మూల నక్షత్రం సందర్భంగా శ్రీ లక్ష్మి అమ్మవారిని విద్యలక్ష్మి రూపంలో అలంకరణ చేసి తామర పూవుల తో చదువుకునే పిల్లల చే బీజక్షరాలు నేర్పించి, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు రావిపాటి రామారావు, ఉపాధ్యక్షులు నిట్టూరి వెంకట రమేష్ , కోశాధికారి గాదంశెట్టి రామారావు కమిటీ సభ్యులు రామడుగువెంకట కోట సుబ్రహ్మణ్యం మిగతా సభ్యులు పాల్గొన్నారు.



## సరస్వతీ దేవి అలంకరణలో పోలేరమ్మ తల్లి

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని కాలేజ్ రోడ్ లో ఉన్న పోలేరమ్మ తల్లి గుడి లో శుక్రవారం నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.మూలా నక్షత్రం పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని సరస్వతి దేవి అలంకరణలో పూజలు నిర్వహించారు.అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ అద్యక్ష, కార్యదర్శి పి. శ్రీనివాసులు, దారా చెన్న కేశవరావు, జి. తిరుమలయ్య మొదలగువారు పాల్గొన్నారు.

## శివాలయంలో సామూహిక అక్షరాభ్యాసం



అగ్ని న్యూస్,మార్కాపురం: మూల నక్షత్రం సందర్భంగా స్థానిక జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి ఆలయంలో గల జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అర్చకులు ప్రకాష్ శర్మ, ఆంజనేయ శర్మ, తేజా శర్మ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ వాలిచెర్ల కేశవ రావు శర్మ, పాలకమండలి సభ్యులు, దేవస్థాన కార్యనిర్వాహక అధికారి ఈదుల చెన్నకేశవ రెడ్డి,దేవస్థాన సిబ్బంది, వాసు, కొండా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## రేపు ముద్దసానమ్మ ఆలయంలో కుంకుమ పూజ

అగ్ని న్యూస్, మార్కాపురం:ఈనెల 22 వ తేదీ ఆదివారము ఉదయము 9:30 కి జమ్మనపల్లికి సమీపంలో ఉన్న ముద్దసానమ్మ ఆలయంలో సహస్ర కుంకుమార్చన కార్యక్రమం జరుగుతుంది అని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.భక్తులు వచ్చి కుంకుమ పూజలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు తీసుకొని వెళ్లవలనని విజ్ఞప్తి చేశారు. పూజకు వచ్చేటప్పుడు ఎటువంటి వస్తువులు మీరు తీసుకొని రావలసిన అవసరం లేదు అని, దేవస్థానం వారే అన్ని సమకూరుస్తారని తెలిపారు. పూజలకు ఎటువంటి రుసుము కూడా చెల్లించాల్సిన అవసరం లేదని నిర్వాహకులు తెలిపారు.

## బీజేవైఎం రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గా జీవి రెడ్డి



అగ్ని న్యూస్, పెద్దారవీడు: పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామానికి చెందిన గుంటక వెంకటేశ్వర్ రెడ్డి (జి వి రెడ్డి) కి భారతీయ జనతా పార్టీ యువజన విభాగం నుండి రాష్ట్ర ఐటీ సెల్ ఇన్చార్జిగా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ బాధ్యతలను అప్పగించారు.ఇప్పటివరకు భారతీయ జనతా యువజన విభాగం ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షుడిగా కొనసాగిన జీవి రెడ్డి ఐటీ సెల్ కన్వీనర్ గా నియమితులయ్యారు. ఇప్పటివరకు జిల్లా ఉపాధ్యక్షుడిగా అధికార పార్టీలు చేస్తున్న తప్పులను వేలెత్తి చూపుతూ అలానే ఆందోళనలలో, నిరసనలు తెలియజేస్తూ , ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో సఫలమయ్యారు. దానికి ఉదాహరణలు అనేకం ఈ కొన్ని రోజుల కిందటే తన సొంత గ్రామంలో డ్రైనేజీ కాలువల విషయంలో మంత్రిని నిలదీస్తూ అడగడం ద్వారా ఈరోజు ఆ సమస్యకు ఒక పరిష్కారం దొరికింది. అలానే ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతి, జలకళలో జరిగిన అవినీతిపై డివిజన్ స్థాయి అధికారిపై విచారణ చేయించడం ఇలాంటివి అనేకమైన సమస్యలను ప్రభుత్వం మీద పోరాడి ప్రజలకు మంచి చేయడంలో జి వి రెడ్డి కృషి ఫలించడం జరిగింది. అలానే యువ సంఘర్షణ యాత్ర పేరుతో జిల్లా మొత్తం కూడా బైకు యాత్ర నిర్వహించారు. అలానే యువతకు జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించి యువతను ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్తున్నారు. నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్గా ఉంటూ వినియోగదారులకు ఏ సమస్య వచ్చినా వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను కూడా వినియోగదారుల ఫోరం నుంచి త్వరగా పరిష్కరించడానికి జిల్లా కన్స్యూమర్ రైట్స్ జడ్జితో కలిసి పని చేసి వినియోగదారులకు న్యాయం చేయడం జరిగింది. జివి రెడ్డి కి రాష్ట్ర బాధ్యతలు రావడం పట్ల ఆయన మిత్రులు అభినందనలు తెలిపారు.

## బిజెవైఎం జోనల్ ఇన్చార్జి గా అశోక్ రెడ్డి



అగ్ని న్యూస్, దోర్నాల: దోర్నాల మండలం ఐనముక్కల గ్రామానికి చెందిన తంగిరాల అశోక రెడ్డి ని బీజేవైఎం కోస్తాంధ్ర జోనల్ ఇంచార్జి గా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ నియమించారు. అశోక్ రెడి గతంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడిగా ఒకసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మూడుసార్లు బాధ్యతలు నిర్వహించారు. చేసే పనిలో నిష్ఠ ఉండడం, పార్టీ వ్యాప్తికి విశేషంగా పని చేయడం తో జోనల్ ఇన్చార్జి బాధ్యతలు కట్టబెట్టారు. తనపై నమ్మకంతో బీజేవైఎం కోస్తాంధ్ర ఇన్చార్జిగా నియమించినందుకు రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరికి, సంఘటన మంత్రి మధుకర్ కి, ప్రకాశం జిల్లా అధ్యక్షులు శివారెడ్డికి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అశోక్ రెడ్డి కి జోనల్ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడం పట్ల స్థానిక పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్నిన్యూస్ The Power Of Truth



## అమ్మవారికి కుంకుమార్చన చేసిన

# కలెక్టర్ దంపతులు



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: త్రిపురాంతకం లోని శ్రీమత్ బాలాత్రి పురసుందరి దేవి ఆలయం లో కలెక్టర్ దినేష్ కుమార్ దంపతులు, సబ్ కలెక్టర్ సేదు మాధవన్ దంపతులు శుక్రవారం కుంకుమార్చన నిర్వహించారు.ముందుగా వీరు కొండమీద వెలసిన త్రిపురాంతకేశ్వరునికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయం లో కుంకుమ పూజ నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి కలెక్టర్ దంపతులను, సబ్ కలెక్టర్ దంపతులను ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికారు. అర్చకులు విశ్వం, ప్రసాద్ లు వేదాశీస్సులను అందచేసి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈఓ ఈదుల శేషవస్త్రాలు అందచేశారు.

## విద్యాలక్ష్మి అలంకరణలో

# రాజ్యలక్ష్మీ అమ్మవారు




అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో రాజ్యలక్ష్మి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.శుక్రవారం అమ్మవారు విద్యాలక్ష్మి అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు అమ్మవారి ని నేత్రపర్వంగా అలంకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు, ధర్మకర్తలు, ఈఓ గొలమారు శ్రీనివాసరెడ్డి తదితరులు ఉత్సవాల్లో పాల్గొన్నారు.



# సరస్వతీ దేవి అలంకరణలో వాసవి మాత

అగ్ని న్యూస్, గిద్దలూరు : గిద్దలూరు లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం మూలా నక్షత్రం పురస్కరించుకొని అమ్మవారికి సరస్వతీ దేవి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

# అయోధ్యలో ప్రతిష్ట కు వెళ్లిన బాల రాముడు




అగ్ని న్యూస్, గిద్దలూరు: అయోధ్యలో ప్రతిష్ట కు వెళుతున్న బాల రాముని కి పట్టణ బీజేపీ అధ్యక్షుడు భవ నాసి వెంకట రామాంజనేయులు స్వాగతం పలికారు.అయోధ్య నగరం లో రామాలయం లో ప్రతిష్ఠ కోసం తీసుకు వెళుతున్న బాల రామునికి స్వాగతం పలికి పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు రూరల్ బీజేపీ అధ్యక్షుడు కె తిరు పాల్ రెడ్డి, జిల్లా ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య,రాచర్ల బీజేపీ అధ్యక్షుడుమెనిగ రాజ గోపాల్ రెడ్డి, బీజేపీ నాయకులు,హిందూ బంధువులు పాల్గొన్నారు. మన ప్రాంతం నుంచి బాల రాముని విగ్రహం తీసుకు వెళ్లి పవిత్ర మైన అయోధ్య లో ప్రతిష్ట చేయడం మన ప్రాంతం చేసుకున్న పుణ్యం అని పట్టణ బీజేపీ అధ్యక్షుడు భవ నాసి వెంకట రామాంజనేయులు అన్నారు.

Cell:9052053003

RR MAN POWERS Your Success is Our Motivation

R R MAN POWER SERVICES

: Our Services :

Security,Bouncers,House Keeping Service, Garden Work Service,office Boys Service.



Door No .1-0,
Markapur Court Center, 4th Class Employees Complex,
MARKAPUR ,Prakasam Dist, Andhra pradesh,
aravind@rrmanpowers.com
info@rrmanpowers.com
www.rrmanpowers.com

## ఉప్పలపాడులో అశేష జనాదరణ మధ్య గడప గడపకు



అగ్ని న్యూస్, పొదిలి: పొదిలి మండలం ఉప్పలపాడు గ్రామ (సచివాలయం)పంచాయతీ లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు.ఎమ్మెల్యే కె.పి నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రతి గడపకు వెళ్లి లబ్ది దారులకు జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి వారికి సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేశారు.ప్రతి గడపన మహిళలు తమ అభిమాన ఎమ్మెల్యే కి బొట్టుపెట్టి హారతులు పట్టారు. ఈ కార్యక్రమం లో మండల ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాలుని గుండె శస్త్ర చికిత్సకు ఆర్థిక సహాయం



అగ్ని న్యూస్, గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని గ్రీన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ .. ఓ బాలుని గుండె శస్త్ర చికిత్సకు తన వంతుగా రూ.10 వేలు ఆర్థిక సహాయం చేసి ఆదుకుంది. గిద్దలూరు పట్టణం నల్లబండ బజారులో ఉప్పరి రాజేష్ – తిరుపతమ్మలు నివాసం ఉంటున్నారు. రాజేష్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వీరి ఆరేళ్ల కుమారుడు ఉప్పరి వాసు గుండె సంబంధితవ్యాధితో బాధపతున్నాడు. ఆ బాలునికి తిరుపతి స్విమ్స్ లో చికిత్స చేయాల్సి ఉంది. ఖర్చులకు సైతం ఇబ్బంది పడుతున్న వీరు గ్రీన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు బిజ్జం సుధాకర్ రెడ్డి దృష్టికి వారి సమస్య ను తీసుకెళ్లారు. ఆయన మానవతా దృక్పథంతో సొసైటీ తరపున రూ. 10 వేలు ఆర్థిక సహాయం చేశారు. సొసైటీ ఉపాధ్యక్షులు బొంతా మధుసూధన్ రెడ్డి, కార్యదర్శి ఎం.వి మారుతి ప్రసాద్ చేతుల మీదుగా రూ. 10 వేలు నగదును బాలుని తల్లిదండ్రులు రాజేష్ తిరుపతమ్మ లకు శుక్రవారం అందజేశారు. ఆర్థిక సహాయం చేసిన దాతకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## వచ్చే ఎన్నికల్లో తాడోపేడో తేల్చుకుందాం - టీడీపీ నేత వక్కలగడ్డ



అగ్ని న్యూస్, మార్కాపురం: వచ్చే ఎన్నికల్లో జగన్ తో తాడోపేడో తేల్చుకోవడానికి టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు సిద్ధం కావాలని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున రావు పిలుపునిచ్చారు. శుక్రవారం బాబుతో నేను ఇంటింటికి ప్రచారం కార్యక్రమం పట్టణం లోని 20 వ వార్డ్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా వక్కలగడ్డ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించాల్సిన సమయం వచ్చిందన్నారు.అనంతరం తెలుగుదేశం నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేయుచూ బాబు అక్రమ అరెస్టు గురించి వివరిస్తూ వారి నుండి 9261292612 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించారు. ఈ కార్యక్రమం లో మార్కాపురం పట్టణం తెలుగుదేశం నాయకులు మౌలాలి , కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, గఫార్, ఖాన్,20 వ వార్డ్ తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట

**- మంత్రి ఆదిమూలపు సురేష్**

అగ్ని న్యూస్, పెద్దారవీడు:అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డా. ఆది మూలపు సురేష్ అన్నారు. పెద్దారవీడు మండలంలోని మద్దలకట్ట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. మద్దలకట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసాకేంద్రం, వైఎస్ ఆర్ హెల్త్ క్లినిక్లను మంత్రి సురేష్ ప్రారంభించారు. గడపగడపలో మంత్రికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో గడప గడపకు తిరిగి సంక్షేమ పథకాలు వివరించి కరపత్రాలు అందచేశారు. ప్రభుత్వ పథకాలు అందిన తీరు పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జడ్పిటిసి ఏరువ చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, సర్పంచ్ గుంటు గాలమ్మ, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి,తహాశీల్దార్ వెంకట కృష్ణా రెడ్డి, ఎంపీడీవో రాజ్ కుమార్, మండల అగ్రికల్చర్ అధికారి బుజ్జి బాయ్,విద్యుత్ ఏఈ రమేష్, ఏపీఓ సాంబ శివయ్య, ఏపీఎం శ్రీనివాసులు,పంచాయతీ రాజ్ ఏఈ రవీంద్ర రెడ్డి, సర్పంచులు రమేష్,సుబ్బయ్య,చిన్నోడు, ఆదం, ఎంపీటీసీలు,వైసీపీ నాయకులు వల్లెల ఈశ్వర్ రెడ్డి,నరాల రామచంద్ర యాదవ్,మూల సత్యనారాయణ రెడ్డి,మూల శ్రీనివాస రెడ్డి,ఏరువ వెంకటేశ్వర్లు రెడ్డి,శొంఠి నాగార్జున రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మార్కాపురం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం అమ్మవారి శాల లో

## శుక్రవారం రాత్రి నిర్వహించిన పూజా కార్యక్రమాలు...

గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు సతీసమేతంగా పాల్గొన్నారు.ఆలయ కమిటీ అధ్యక్షులు చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, కార్యదర్శి సూరె సుబ్బారావు, కోశాధికారి రామడుగు రమేష్ తదితరులు కార్యక్రమాలు పర్యవేక్షించారు. అర్చకులు జొన్నాబట్ల రాము శర్మ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.






















Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)